

అల్వాల్‌లోని శ్రీ బాలాజీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శనివారం కంటోన్మెంట్, మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి పూజలు నిర్వహించారు. పూజల్లో నాయకులు బద్దం పరశురాం రెడ్డి, జేఏసీ వెంకన్న, ఢిల్లీ పరమేశ్, వీఎస్ రాజు, పుదారి రాజేశ్ కన్న, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

*– మల్కాజిగిరి, అక్టోబర్ 7*

## వృద్ధాశ్రమాలకు సహాయం అందించాలి..



గ్రీన్‌హిల్స్‌కాలనీలో నిత్యావసర వస్తువులను విజన్ ఇండ్ ఫౌండేషన్ సభ్యులకు అందజేస్తున్న తాసీల్దార్ సుధా లింగాల

గౌతంనగర్, అక్టోబర్ 7 : వృద్ధాశ్రమాలకు సహాయం అందించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని అల్వాల్ తాసీల్దార్ సుధా లింగాల అన్నారు. మౌలాలి డివిజన్ , గ్రీన్‌హిల్స్‌కాలనీ అసోసియేషన్ భవన్‌లో గణేశ్ చవితి ఉత్సవాల సందర్భంగా అన్నదానం కోసం సమకూర్చిన కిరాణా వస్తువుల్లో మిగిలిన 50కిలోల బియ్యం, 10కిలోల కంది పప్పు, ఇతర వస్తువులను శనివారం తాసీల్దార్ జవహర్‌నగర్‌కు చెందిన విజన్ ఇండ్ ఫౌండేషన్ అనాథ వృద్ధాశ్రమ ప్రతినిధులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రీన్‌హిల్స్‌కాలనీ ప్రధాన కార్యదర్శి, గణేశ్ ఉత్సవ కమిటీ చైర్మన్ గుమ్మా వెంకటేశ్వర్లు, కన్వీనర్ రమణయ్య, కోశాధికారి భాస్కర్, సభ్యులు రామరాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలి



బృందావన్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ సబితాకిశోర్

మల్కాజిగిరి, అక్టోబర్ 7: సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యతను పాటించాలని వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబితాకిశోర్ అన్నారు. శనివారం బృందావన్‌కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు కార్పొరేటర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. డివిజన్‌లో ఇప్పటికే చాలా కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు పూర్తి చేశామని, గుంతలు పడిన రోడ్లకు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపడుతున్నారని అన్నారు. అధికారులతో సర్వే చేయించి అభివృద్ధి పనులు చేపడుతామన్నారు. ఈఈ రాజు, డీఈఈ కార్తిక్, అనిల్‌కిశోర్, కరుణాకర్‌రావు, గోపి, మనోజ్, సాయికుమార్, వాసు, రాజేశ్ పాల్గొన్నారు.

## ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తాం ..



ఆదర్శ్‌నగర్‌లో సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ శాంతి

మల్కాజిగిరి, అక్టోబర్ 7: ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం ఆదర్శ్‌నగర్, చందరపురంకాలనీలో అధికారులతో కలసి కార్పొరేటర్ పాదయాత్రచేసి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ..సీసీ రోడ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరైనాయని అన్నారు. త్వరలో పనులు ప్రారంభిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ రాజు, ఏఈ లక్ష్మి, ప్రేమ్, వీణ, అశ్విన్, విఠల్‌రెడ్డి, చిరంజీవిరెడ్డి, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



గౌతంనగర్ డివిజన్, మిర్జాలగూడలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ సునీతారాముయాదవ్

# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం..

- కార్పొరేటర్ సునీతారాముయాదవ్
- రూ.62 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మల్కాజిగిరి, అక్టోబర్ 7: బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ సునీతారాము యాదవ్ అన్నారు. శనివారం మిర్జాలగూడలో రూ.51లక్షలు, భవానీనగర్‌లో రూ.11లక్షలతో చేపట్టే భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులకు కార్పొరేటర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు యుద్ధప్రాతిపది కన జరుగుతున్నాయని అన్నారు. డివిజన్‌లోని చాలా కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి కనెక్షన్‌లను పూర్తి చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ లౌక్య, ఏఈ దివ్యజ్యోతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ నరేంద్ర, మేకల రాముయాదవ్ ,తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉచిత వైద్య శిబిరాలు

మల్కాజిగిరి, అక్టోబర్ 7: మర్రి రాజశేఖర్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మల్కాజిగిరి డివిజన్, అంబేద్కర్ భవన్, గౌతంనగర్‌లోని కట్ట మైసమ్మ గుడి వద్ద, వెంకటాపురం డివిజన్, భూదేవినగర్‌లోని పార్కులో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 1.30గంట వరకు వైద్యసేవలు అందిస్తారని, ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి కోరారు.

## విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి : కార్పొరేటర్

మల్కాజిగిరి, అక్టోబర్ 7: విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం గోల్‌నాక ప్లే గ్రౌండ్, ఓల్డ్ అల్వాల్ ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో యువకులకు స్పోర్ట్స్ కిట్స్‌ను కార్పొరేటర్ అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుందని అన్నారు. యువకులు మంచి ప్రతిభతో రాష్ట్ర జట్టులో ప్రవేశం పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీ శ్రీనివాస్ రెడ్డి, ఈఈ రాజు, చందలి, వీణ, జార్జి, రేణుక, స్వేత, సాయిరాం, అరవింద్, అశ్విన్ పాల్గొన్నారు.

## కేసీఆర్ స్పోర్ట్స్ కిట్ల పంపిణీ

దుండిగల్, అక్టోబర్ 7 : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ రామకృష్ణతో కలిసి స్థానిక మేయర్ కొలన్ నీలా గోపాల్‌రెడ్డి శనివారం కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లను క్రీడాకారులకు అందజేశారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 33 డివిజన్లకు కిట్లు అందించామని, క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు విజయలక్ష్మి, సుబ్బారావు, శ్రీరాములు, సురేశ్ రెడ్డి, రవికిరణ్, రాజేశ్వరీ, వీరేందర్‌రెడ్డి, ఎం.సుజాత పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి

దుండిగల్, అక్టోబర్ 7 : నియోకవర్గ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ అన్నారు. శనివారం తన కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన ప్రజలు తమ సమస్యలను కౌన్సిలర్‌కు విన్నవించారు. సంబంధిత అధికారులకు ఫోన్‌లో మాట్లాడి సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## చెట్లను నాటుదాం..

దుండిగల్,అక్టోబర్7 : భవిష్యత్‌తరాల మనుగడ కోసం ప్రతి ఒక్కరూ విధిగా చెట్లను నాటి సంరక్షించాలని నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధనరాజ్‌యాదవ్ పిలుపునిచ్చారు. శని వారం నిజాంపేట్‌లోని 14వ డివిజన్‌లోని విజ్ఞాన్ విద్యాలయ స్కూల్ ఎన్‌సీసీ విద్యార్థుల ఆధ్వర్యంలో ఆయన మొక్కలు నాటారు.

## ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పాలన

దుండిగల్,అక్టోబర్ 7 : ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పరి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు శంభీపూర్ రాజు అన్నారు. శనివారం వివిధ ప్రాంతాల ప్రజలు శంభీపూర్‌లో ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిశారు. వారి సమస్యలను విన్న ప్రభుత్వ విప్ సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిష్కరిం చాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం గత తొమ్మిదేళ్లలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి యావత్ దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు.

*కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన సుల్తానా బేగం, పి.మహేశ్, పూజిత అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక సాయం అందించాలని ఎమ్మె ల్సీకి విన్నవించారు. స్పందించిన ఆయన సీఎం సహాయనిధికింద సుల్తానాబేగంకు రూ.1 లక్ష, మహేశ్‌కు రూ. 7 లక్షలు, పూజితకు రూ.2.5 లక్షల ఎల్‌ఓసీ పత్రాలను మంజూరి చేయించి శనివారం అందజేశారు.

*దుండిగల్ మున్సిపాలిటీ పరిధి మల్లంపేట్ రింగ్‌రోడ్ ఎంట్రీ, ఎగ్జిట్ ప్రారంభోత్సవ ఏర్పాట్లను శనివారం ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పరిశీలించారు. సివిల్ సప్లై కార్పొరేషన్ మాజీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# గంజాయి రవాణా.. నలుగురు అరెస్టు



పట్టుకున్న గంజాయి, ఇద్దరు నిందితులతో ఎక్సైజ్ పోలీసులు

మల్కాజిగిరి, అక్టోబర్ 7: గంజాయి రవాణా చేస్తున్న నలుగురిని మల్కాజిగిరి ఎక్సైజ్ పోలీసు లు అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ భరత్‌భూషన్ కథనం ప్రకారం.. ద్విచక్ర వాహనాలలో గంజాయిని తరలిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు ఈస్ట్ ఆనంద్‌బాగ్, ఉప్పరిగూడలలో పోలీసులు తనిఖీ చేశారు. ఈ క్రమంలో మౌలాలి ఆర్టీసీ కాలనీకి చెందిన ధమనీష్, ఆనంద్‌బాగ్‌కు చెందిన సుమంత్, ఉప్పరిగూడకు చెందిన సయ్యద్ మహ్మద్, ఆర్టీసీ కాలనీకి చెందిన మహేశ్ ల వాహనాలు తనిఖీ చేయ గా గంజాయి బయటపడింది. వీరి నుంచి రూ.1.5లక్షల విలువగల 15కిలోల గంజాయి, రెండు సెల్ ఫోన్‌లు, రెండు బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు.

## నిమజ్జనం విజయవంతం.. అధికారులకు సన్మానం



సమావేశంలో మాట్లాడుతున్న కుషాయిగూడ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్

చర్లపల్లి, అక్టోబర్ 7 : కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ విభాగాల అధికారుల సమన్వయంతో గణేశ్ నిమజ్జన ఉత్సవాలను ఘనంగా నిర్వహించామని కుషాయిగూడ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. శనివారం ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలోని శ్రీనివాస్‌నగర్ గంగా ఫంక్షన్‌హాల్‌లో ఉప్పల్ భాగ్యనగర్ ఉత్సవ సమితి కో కన్వీనర్ చల్లా ప్రభాకర్ ఆధ్వర్యంలో గణేశ్ నిమజ్జనం విజయవంతం చేయడంలో భాగస్వాములైన అధికారులను సన్మానించి.. జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..గణేశ్ ఉత్సవ సమితి నాయకులు, వివిధ విభాగాల అధికారులతో కలిసి పనిచేయడం సంతోషాన్ని ఇచ్చిందన్నారు. అనంతరం కుషాయిగూడ డీఐ సాయి ప్రకాశ్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రవీందర్‌లు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు ఉపేందర్‌యాదవ్, శేఖర్, ఏఈలు అభిషేక్, లింగారావు, స్వరూప, ఎలక్ట్రికల్ డీఈ ముత్తయ్య, ఏఈ రామకృష్ణ, శానిటరి ఇన్‌చార్జి నాగరాజు, రవీందర్, గణేశ్ ఉత్సవ సమితి వివిధ డివిజన్ల కన్వీనర్లు శివరామకృష్ణ, కిశోర్, నవీన్‌యాదవ్, మర్రి మోహన్‌రెడ్డి, రాఘవరెడ్డి, రమేశ్‌యాదవ్, కమల్‌పంత్, లక్ష్మణ్‌గౌడ్, మచ్చ పాండు గౌడ్, దశరథ్, వెంకులు, హేమలత, ఏనుగు సీతారామి రెడ్డి, పవన్, నాథం, అప్పినాయి, సందీప్, దివ్య, రాకేశ్, విజయ్, శ్రీదేవి, వివేక్, గోపాల్‌గౌడ్, సందీప్‌రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

దుండిగల్,అక్టోబర్7 : ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమానికి ప్రవేశపెడుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మత్స్యశాఖ అధికారి బి.పూర్ణిమ అన్నారు. శనివారం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేట్ చెరువులో మత్స్యశాఖ ఆధ్వర్యంలో 100 శాతం సబ్సీడీపై అందించిన 1.30 లక్షల చేపపిల్లలను ముదిరాజ్ సంఘం ప్రతినిధులతో కలిసి విడుదల చేసి మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మురళీయాదవ్, విష్ణువర్ధన్‌రెడ్డి, మత్స్యకార సహకార సంఘాల అధ్యక్షులు మన్నె రాజు, కౌన్సిలర్ శ్రీనివాస్‌రెడ్డి, భౌరంపేట్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మన్నె బాలరాజ్, భాగయ్య, భిక్షపతి, మల్లేశ్, గణేశ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి

### మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

మారేడ్‌పల్లి, అక్టోబర్ 7: స్థానికంగా నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ...వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తున్నట్లు మంత్రి తల సాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శనివారం మోండా డివిజన్ బండిమెట్‌లో రూ. 20.70 లక్షల నిధులతో చేపట్టనున్న డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. సనత్‌నగర్‌లో 9 సంవత్సరాల్లో నియోజకవర్గంలో రూ. 1400 కోట్లతో పలు అభివృద్ధి పనులను చేసినట్లు వివరించారు. ముఖ్యంగా మోండా డివిజన్‌లోని బస్తీ, కాలనీల్లో దీర్ఘకాలికంగా ఉన్న పలు సమస్యలకు పరిష్కారం చూపినట్లు తెలిపారు. కార్పొరేటర్ కొంతం దీపిక, ఆకుల రూప పాల్గొన్నారు.